
వరంగల్ : కల్యాణనగర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


కొత్తవాడ తోట మైదానంలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే నరేందర్


హనుమకొండ పద్మాక్షి గుండం వద్ద వాయినం ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు


నర్సంపేట : అంగడి గ్రౌండ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# అంబరాన్నంటిన సద్దుల సంబురం

**బతుకమ్మ.. మళ్లీ రావమ్మా.. అంటూ మహిళల వీడ్కోలు**

జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. పల్లె, పట్నంలో ఆడబిడ్డలు సంతోషంగా ఆడిపాడారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో ఆదివారం సాయంత్రం వేళ వీధులు, ప్రధాన కూడళ్ల వద్ద అంతా కలిసి ఆటపాటలతో సందడి చేశారు. దీంతో దారులన్నీ పూలవనాలుగా మారాయి. అనంతరం గంగమ్మ ఒడికి గౌరమ్మను చేర్చారు. హనుమకొండలోని పద్మాక్షిగుట్ట, మెట్టుగుట్ట, వరంగల్‌లోని రంగలీల మైదానం, చిన్నవడ్డేపల్లి తదితర ప్రాంతాలన్నీ కిటకిటలాడాయి. సమీప చెరువులు, కుంటల్లో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

***- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 22***


ఓటు ఆవశ్యకతను తెలుపుతూ పేర్చిన బతుకమ్మ


నర్సంపేటలో వేంకటేశ్వరస్వామి ఆకారంలో బతుకమ్మ


:హనుమకొండ : బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న యువతి


పరకాల : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు


హసన్‌పర్తి: మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే రమేశ్


వరంగల్ : బతుకమ్మ వేడుకల్లో మాట్లాడుతున్న నగర మేయర్ గుండు సుధారాణి


పరకాల : ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతితో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత, మహిళా కౌన్సిలర్లు


హనుమకొండ: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


హనుమకొండ: బతుకమ్మ ఆడుతున్న చీఫ్‌విప్ సతీమణి రేవతి


కాజీపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

